# క్రైస్తవుల స్థిరమనస్సు

## Christian's Secure Position

*ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధ వలన తొలగింపబడి మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి. మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంతదినము వరకును మహిమ కలుగును గాక. ఆమేన్* *2 పేతురు 3:17, 18*

దేవుని వాక్య విద్యార్థులముగా మన ఆసక్తి "మీరు ఈ సంగుతులు ముందుగా తెలిసికొనియున్నారు" అను పద సముదాయమునందు ఉంచుదము. గ్రహీతలు ఇంతకు ముందే ఎరిగిన "ఈ"ని గూర్చి మనము తెలిసికొనవలెను. 2 పేతురు 3:14లో ఇంతకు ముందు వాడిన "వీటి" (ఈ)ని గమనించండి. మొదటి మరియు రెండవ "ఈ" మధ్య పేతురు చెప్పిన విషయములు మనము గమనించవలెను. 3:14-16లోని ఆలోచనలో పేతురు చెప్పిన విషయాలు, వారు "వీటి కొరకు కనిపెట్టు వారు" అయి ఉన్నారు కాబట్టి పేతురు 3:14లో అలా చెప్పినాడు. వారు దేని కొరకు ఎదురుచూచు చున్నారు? జవాబు: "అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త అవకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును" 2 పేతురు 3:13. ఇక్కడే క్రైస్తవుల స్వాస్థ్యము దేవుని ద్వారా ఉంచబడియున్నది.

యేసు శిష్యులు, "శిష్యులు" అను మాటకు అర్థమయి ఉన్నారు. mathetes అను గ్రీకు మాట నుండి శిష్యులు అనుమాట తర్జుమా చేయబడినది. దాని అర్థం నేర్చుకొనువాడు. యేసు **"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే** నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు" యోహాను 8:31 అని వివరించి యున్నాడు. పేతురు "పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసి యున్నాడు" 2 పేతురు 3:15 అన్నాడు. దేవుని జ్ఞానము, "గ్రహించుటకు కష్టమైన కొన్ని సంగతులు" (16) కలిగి ఉంటుంది. "గ్రహించుటకు కష్టమైన" అను పదసముదాయము dusenotos అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. ఇది రెండు మాటల కలయిక; dus అనగా కష్టముతో; notos అనగా గ్రహించుట-ఆ విధముగా గ్రహించుటకు కష్టమైన అని అర్థము. దేవుని జ్ఞానము సాధారణ విషయములు కలిగి ఉండదు; కాబట్టి యేసు శిష్యులు "విద్యావిహీనులు, అస్థిరులు" అయి ఉండరాదు. మనము మన రక్షణనందు ఎదుగుతాము. మనమలా ఎదుగకపోయినట్లయితే, "నీతి విరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచిపడిపోతారు" (వ.17).

మన క్రొత్త జన్మల కృప ద్వారా మనము పొందిన ఉన్నత స్థితినుండి పడిపోకుండ క్రైస్తవులను ఆపుటకు పేతురు రెండు పత్రికలను వ్రాసినాడు. గత పాఠములో ప్రతి క్రమమును గూర్చి వివరముగా ధ్యానించియున్నాము. క్రొత్త జన్మ వేదాంతమునందలి ప్రతి క్రమము దేవుని జ్ఞానమైయున్నది (1 కొరింథీ. 1:31; 2:4, 5; 6:11). నాలుగవ పాఠమునందు దైవత్వములోని ప్రతి పాత్ర క్రైస్తవుల కొరకు ఎలా పనిచేసినారో నేర్చు కొనియున్నాము. ఈ వేదాంతమువలనే పేతురు "నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" 2 పేతురు 3:2 అని పరిచయము చేసియున్నాడు. "నిర్మలమైన మనస్సులు" అని చెప్పబడిన దాని సంపూర్ణ నిర్వచనము కొరకు దయచేసి రెండవ భాగము యొక్క ఉపోద్ఘాతమునందు మాట నిర్వచనమును చూడండి.

పేతురు తన పని ప్రారంభించుటకు, "జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు... ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను" 1 పేతురు 1:3 అని వ్రాసియున్నాడు. క్రైస్తవుల జీవముతో కూడిన నిరీక్షణ, "నీతిమంతుల నివాసమైన క్రొత్త ఆకాశము క్రొత్తభూమి"నందు మన స్వాస్థ్యము ప్రధానము చేయ బడిన సమయమునందు నెరవేర్చబడుతుంది. మన ప్రస్తుత సహజ అవసరతలైన "మెప్పు, మహిమ, ఘనత" 1 పేతురు 1:7ను మన స్వాస్థ్యము తృప్తిపరుస్తుంది. కాబట్టి, మనము ప్రతి ప్రయత్నమును "ఆయన దృష్టికి నిష్కళంకులు, నిందారహితులు గాను కనబడునట్లు" 2 పేతురు 3:14 చేయవలెను.

తిరిగి జన్మించిన మన గుర్తింపు కొరకు పేతురు వాడిన సవాలుతో కూడిన పద జాలమును ఈ పాఠమునందు మనము అర్థము చేసికొనుటకు కోరుకొందాము. ఈ పాఠమునకు శీర్షికగా 1 పేతురు 2:9, 10 పని చేయవచ్చును. విశ్వాసులైన క్రైస్తవులు దేవుని కృపవలన స్థిరమనస్సు కలిగిఉంటారు. దానిని కలిగియుండటం లేక విడిచి పెట్టడం మనకు సంబంధించిన విషయము. మనకు విరోధముగా సాతాను ఉపయోగించు అబద్ధ బోధకులు మరియు నాస్తికుల నుండి మనము నిలబడునట్లు మన నిజ గుర్తింపు ఎలా సహాయపడుతుందో మనము చూడవలెను. దేవుడు తన పిల్లలను నిజముగా ఎలా గుర్తిస్తాడు అనుదానియందు క్రైస్తవులు విశ్వాసము కలిగియుండునట్లు సహాయపడుట ఈ పాఠము యొక్క గురి. నేటి క్రైస్తవులు, అబద్ధ బోధకులను మత వ్యాపారస్తులను మరియు నాస్తికులను ఎదుర్కొని జయించుటకు ఈ గుర్తింపు అవసరమైయున్నది. యూదా 4, 12, 13, 16 నందు వారిని గూర్చి యూదా ఇచ్చిన వివరణను చూడండి.

## పాఠము

దేవుని ప్రజలను **ఏర్పరచబడినవారు**గా గుర్తించుట ద్వారా పేతురు తన పత్రికను ప్రారంభించి ముగించినాడు (1 పేతురు 1:1; 5:13). 1, 2 పేతురు రెండవ విషయానికి సంబంధించి, రెండవ భాగము, మొదటి పాఠము చూడండి. "ఏర్పరచబడినవారు" అను మాట యొక్క అర్థమును,

వాడుకను ఈ సమాచారము వివరిస్తుంది. ఆయన ప్రతి క్రైస్తవుని ఎన్నుకొనుట కొరకు, పరిస్థితుల వలన ప్రభావితుడు కాక తన సొంత చిత్తము చొప్పుననే దేవుడు ఎన్నుకొంటాడని అది మనకు అభయమిస్తుంది. "తండ్రి చేత వానికి కృప అనుగ్రహింపబడకుంటే ఎవడును నా యొద్దకు రాలేడు" యోహాను 6:65 అని యేసు ఇది మనస్సులో ఉంచుకొనే చెప్పిఉంటాడు. ఆయన ఇంతకు ముందే, "కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్య జీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును" యోహాను 6:40 అని చెప్పాడు.

దేవుని చేత "ఎన్నుకొనబడిన" వాస్తవము తరువాత, ఆయన చిత్తానుసారమైన నీతిని బట్టి, క్రైస్తవులు "దేవుని ఏర్పరచబడినవారు." మనమెవరము అను దానికి నమ్మిక కలిగించుటకు ఈ మాట చాలును; అయినప్పటికి, మన ఆత్మీయ ఎదుగుదల కొరకు మన గుర్తింపు చాలా ప్రాముఖ్య మవుటవలన, దేవుని నుండి మరి ఎక్కువ నిశ్చయము కలిగియున్నాము. ఉదహరణకు, దేవుని కుమారులుగా మన గుర్తింపును గూర్చి మన ఆత్మతో సాక్ష్యమిచ్చుటకు పరిశుద్ధాత్ముడు మనతో నివసించునట్లు దేవుడు ఏర్పాటుచేసియున్నాడు (లూకా 11:13; రోమా 8:16; 1 థెస్స. 4:8). మన గుర్తింపును గూర్చిన సత్యమును మనము బైబిలునందు చదువగలము. ఈ సమాచారమును మనకందించుటకు పరిశుద్ధాత్ముడు సాధనము (యెషయా 43:6, 7; 2 పేతురు 1:20, 21). లేఖనముల యందు మనము మన గుర్తింపును గూర్చి చదివినప్పుడు, మనము విని, నమ్మి, అర్థము చేసికొనిన దానియందు విశ్వాసముంచ నిర్ణయించు కొనినప్పుడు మనమెవరిమో, ఎవరి వారమో అర్థము చేసికొనవచ్చును. అప్పుడు పరిశుద్ధాత్ముడు మన విశ్వాసమును బలపరుస్తాడు (రోమా 8:16).

ఆయన దీనిని ఎలా చేస్తాడు? జవాబు తెలిసికొనుట కొరకు మనము అభ్యా సము చేయ వలెను. తండ్రియైన దేవుని, మన రాజు ప్రధాన యాజకుడు అయిన యేసును అంగీకరించినట్లు మనము పరిశుద్ధాత్మ సన్నిధిని అంగీకరిస్తాము. మనము బైబిలునందు దైవత్వమును గూర్చి చదువుతాము. సృష్టిలో మనకొరకైన దేవుని ఉద్దేశమునకు సంబంధించి దైవత్వములోని ప్రతి వ్యక్తి తన పాత్రను నిర్వహించినట్లు మనము అర్థము చేసికొంటాము. ఈ సమయములో వారు మనకొరకు ఏమి చేస్తున్నారో మనము విని దానిని అంగీకరిస్తాము. దేవుడు మనకు తండ్రిగా ఉన్నాడు. క్రీస్తునందలి దేవుని నూతన నిబంధనయందు విశ్వాసముంచుటకు మనము నిర్ణయించు కొని, ఆ తరువాత మన విశ్వాసమునకు విధేయులమైనట్లయితే, యేసుక్రీస్తు యొక్క యాజకత్వము వారమునకు ఏడురోజులు, రోజుకు ఇరవైనాలుగు గంటలు పూర్తిగా పనిచేయుట మనము చూస్తాము.

దేవుని కుమారులుగా మన గుర్తింపును అంతర్గతము చేయుట కొరకు క్రైస్తవులతో సాక్ష్యము పలుకుట, మనను పరిశుద్ధపరచుటలో పరిశుద్ధాత్మయొక్క సాధనములలో ఇది ఒకటి (2 థెస్స. 2:13-15). దేవుని కుమారులుగా గుర్తింపు పొందుట క్రైస్తవులకు ఎంత ప్రాముఖ్యము? మన మనస్సాక్షులలో నుండి పాపాపరాధము తీసివేయబడు నట్లు దేవుడు యేసును సిలువకు పంపుట అతి ప్రాముఖ్యము (హెబ్రీ. 9:8, 9, 14). పరిశుద్ధాత్ముడు మనతో సహవసించి మన కొరకు తన పనిని కొనసాగించుటకు ముందు ఇది జరుగవలసియున్నది (యోహాను 7:37-39; 1 పేతురు 1:2). దేవుని కుమారులుగా గుర్తింపును కోరు లోకమునందలి పరిపక్వత చెందిన ప్రజలు మాత్రమే అబ్రాహాము సంతానము. దయచేసి గలతీ. 3:26-4:7 చదవండి.

రోమా 9-11 అధ్యాయముల నందలి నిజ "దేవుని ఇశ్రాయేలు" యొక్క పౌలు గుర్తింపు, "ఏర్పరచబడినవారు" అను మాట యొక్క వాడుకను అర్థము చేసికొనుటకు అవసరమైయున్నది. రోమా 9:11, 12లో "క్రియలమూలముగా కాక పిలుచువాని మూలముగానే నిలకడగా ఉండు నిమిత్తము" అని స్థాపించిన తరువాత, "పౌలు నా ప్రజలు కాని వారికి నా ప్రజలనియు, ప్రియురాలు కానిదానికి ప్రియురాలనియు, పేరు పెట్టుదును. మరియు జరుగునదేమనగా, మీరు నా ప్రజలు కారని యేచోటను వారితో చెప్పబడెనో, ఆచోటనే జీవముగల దేవుని కుమారులని వారికి పేరు పెట్టబ డును." రోమా 9:25, 26 అని దేవుడు హోషేయతో చెప్పిన దానిని ఉదాహరణగా చెప్పి యున్నాడు. "ఇశ్రాయేలు కుమారుల సంఖ్య సముద్రపు ఇసుకవలె ఉండినను శేషమే రక్షింప బడునని యెషయాయు ఇశ్రాయేలును గూర్చి బిగ్గరగా పలుకుచున్నాడు" (రోమా 9:27, 28). ప్రస్తుతం ఈ సమయములో భూమిమీద ఏడువందల కోట్ల జీవాత్మలు సంచరించుచున్నవి. ఇక్కడున్న ప్రతి ఒక్కరము దేవుని కుమారులగుటను ఎన్నుకొనవలెను; అయినప్పటికి, ఎప్పుడు దేవుని పిల్లలుగా శేషమే మిగులుతుంది. ఈ వాస్తవమునందలి విచారమును దర్జీలు అర్థము చేసి కొనగలరు. ఇది "దేవుని కుమారులు" అను గుర్తింపు పొందిన మన ఆత్మలను ఇది చెమ్మ గిల్లజేయదు. రోమా 8:18-23; ఫిలిప్పీ. 2:14-16; 1 థెస్స. 5:4-11 చూడండి.

"దేవుడు తన ప్రజలను విసర్జించెనా? అట్లనరాదు. నేను కూడ ఇశ్రాయేలీయు డను, అబ్రాహాము సంతానమందలి బెన్యామీను గోత్రమునందు పుట్టినవాడను" రోమా 11:1. అని పౌలు చెప్పినప్పుడు దేవుని ప్రజల నిజ గుర్తింపు కొరకు తన వ్యాఖ్యమును వినిపించినాడు. రోమా లోని పరిశుద్ధులకు వ్రాసినప్పుడు ఆయన క్రైస్తవుడు (రోమా 1:1; ఫిలిప్పీ. 3:7-11). "ఆలాగైన ఏమ గును? ఇశ్రాయేలు వెదుకునది ఏదో అది వారికి దొరకలేదు, ఏర్పాటు నొందిన వారికి అదిదొరికెను" రోమా 11:7 అని పౌలు అడిగినాడు. దేవుని కొరకు క్రీస్తు నిర్మించుచున్న సంఘము "దేవుని ఏర్పర చబడిన ప్రజలు." మనము వాగ్దాన పుత్రులము (రోమా 9:8). ఇంతకు ముందు యూదులు,

అన్యులుగా గుర్తింపు పొందిన ప్రజలు "కృపచేత ఏర్పరచబడిన శేషము" అయ్యారు (రోమా 11:5, 17-21). దేవుడు ఏర్పరచుకొనిన ప్రజల గుర్తింపును గూర్చి తన గొప్ప చర్చనందు ముందు చెప్పిన ప్రకటనలను పేతురు వివరించి యున్నాడు. దయచేసి 1 పేతురు 2:4-10 చదవండి. క్రైస్తవులు, పాపము, అపరాధము, మరణము, మరియు మోషే ధర్మశాస్త్ర వర్గమునకు చెందిన అన్ని చట్టముల నుండి స్వతంత్రులు (1 పేతురు 2:16; హెబ్రీ. 2:14, 15). మనము "అబ్రాహాము సంతానము మరియు వాగ్దాన ప్రకారము వారసులము"గా గుర్తింపు పొందుట వలన, అన్ని సాంఘిక అంతస్తులు, కులము, యోగ్యత, పెద్దరికము, జాతి మరియు లింగము నుండి కూడ స్వతంత్రులము.

యేసు దేవుని చేత ఎన్నుకొనబడినవాడు (హెబ్రీ 2:4-6). ఆయనను సిలువ వేయమని రోమనులను వెంబడించిన యూదులకు క్రీస్తు దేవుని చేత ఏర్పరచబడిన వాడు అని తెలుసు (లూకా 23:35). వారిలో అనేకులు నజరేయుడైన యేసును క్రీస్తుగా గుర్తించలేదు. పేతురు ఈ పత్రికలు వ్రాయుటకు అనేక సంవత్సరముల ముందు యూదులు మరియు మహాసభ వారికి ఈ సంబంధమును తెలిపియున్నాడు, అయితే, వారు ఏర్పరచబడిన వానిని సిలువ వేసిన తరువాత అతడు తెలియజేసినాడు (అపొ. కార్య. 3:11-16; 4:8-11 చూడుము). పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై "మరి ఎవరివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణపొంద వలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొంద లేము" అపొ.కార్య. 4:12 అని ప్రకటించినాడు. ఈ ప్రకటన దేవుని మనస్సు నుండి ఉద్భవించినది (1 కొరింథీ. 2:10-13; 2 పేతురు 1:19-21). ప్రపంచములో ఉన్న, ప్రస్తుత యూదామతముతో కలిపి, అన్ని మతముల శ్రేష్ఠతను ఇది ఖండిస్తుంది. "దేవునిచేత ఏర్పరచబడిన శేషము" మరియు ఇతర గుంపుల మధ్య ఇది రేఖను విభజిస్తుంది.

నజరేయుడైన యేసు యూదులు ఎదురు చూస్తున్న క్రీస్తు అయితే, మానవ జ్ఞానమును బట్టి వారు, లోకనాయకులు ఆయనను గుర్తించుటలో తప్పిపోయినారు (1 కొరింథీ. 1:22; 2:8). "ఇల్లు కట్టువారు ఏ రాతిని నిషేధించిరో అదే మూలకు తల రాయి ఆయెను మరియు అది అడ్డురాయియు అడ్డుబండయు ఆయెను" 1 పేతురు 2:7. దేవుని రాజ్యము వారి యొద్దనుండి తొలగింపబడి దాని ఫలమిచ్చు జనులకియ్య బడునని యేసు యూదా నాయకులకు చెప్పినప్పుడు (మత్తయి 21:42-46) పై ప్రకటనను ఆయన కీర్తన 118:22, 23 నుండి ఉదహరించి చెప్పినాడు. "అంతి యొకయలో మొట్టమొదటి క్రైస్తవుల"నబడిన (అపొ. కార్య. 11:26) దేవుని ఏర్పరచబడిన శేషమునకు రాజ్యము ఇవ్వబడియున్నది.

పైన చెప్పినది యేసుక్రీస్తు అయిన నజరేయుడైన యేసు యొక్క గుర్తింపు. ఆయన "సీయోను రాయి, ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాయి" 1 పేతురు 2:6. రాజైన దావీదు యెబూసీయులను జయించి యెరూషలేమును పట్టుకొన్నప్పుడు సీయోను దుర్గము లేక కోటను వారినుండి తీసికొనియున్నాడు. అతడు ఆ దుర్గమునందు నివసించినాడు. ఆ ప్రాంతము దావీదు పురముగా పిలువబడినది (2 సమూయేలు 5:6, 7; 1 దిన. 11:4-9). ఆ తరువాత అతడు మందసమును తన నగరికి తెప్పించుకొనెను, సొలొమోను మందిరము కట్టుట ముగించువరకు అది అచ్చటనే యున్నది (2 సమూయేలు 6:17; 1 రాజులు 8:1). కాలక్రమములో సియోను యెరూషలేమునకు పర్యాయపదమైనది (2 రాజులు 19:21; యెషయా 2:3). అనేక కీర్తనలలో "సీయోను పర్వతము"ను గూర్చి వ్రాయబడినది. యేసు యూదుల రాజుగా ప్రవచన రూపకమైన ప్రారంభమును అంగీకరించుటకు యెరూషలేములోనికి గాడిదపై వచ్చుచుండగా, కొందరు యూదులు "సీయోను కుమార్తెలను" గూర్చి పాడిరి. మనుష్య కుమారుడుగా, ఆయన మరియ ద్వారా దావీదు కుమారుడైయున్నాడు (2 సమూ యేలు 7:16; మత్తయి 21:1-11; లూకా 1:30-33).

"శేషించువారు యెరూషలేములోనుండి బయలుదేరుదురు; తప్పించుకొనినవారు సియోను కొండలోనుండి బయలుదేరుదురు; సైన్యముల కధిపతియగు యెహోవా ఆసక్తి దీనిని నెరవేర్చును" 2 రాజులు 19:31 (చూడు యెషయా 9:6, 7). సన్హెరీబు యెరూషలేమును భయపెట్టుచున్న కాలములో రాజైన హిజ్కియాకు చెప్పవలెనని దేవుని యొద్ద నుండి యెషయాకు వచ్చిన సందేశమిది. హెబ్రీ గ్రంథకర్త, యెషయా సీయోను పర్వతమును క్రీస్తునందు దేవుని సంఘము యొక్క వివరణగా చూచి యున్నాడు.

> *ఇప్పుడైతే సీయోను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలే మునకును, వేవేలకొలది దేవదూతల యొద్దకును పరలోకమందు వ్రాయబడి యున్న జేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతులు ఆత్మల యొద్దకును, క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్ద కును హేబెలు కంటె మరి శ్రేష్ఠముగా పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు.*
>
> *హెబ్రీ. 12:22-24*

పైవన్నీ నిర్మించుటకు యేసుక్రీస్తు మూలరాయియైయున్నాడు. ఆయన "మనుష్యులచేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు అమూల్యమును సజీవమునైన రాయి" 1 పేతురు 2:4. ఈ పాఠమునందలి పై భాగము నుండి మన మర్థము చేసుకొనదగినది, క్రైస్తవులమైన మనము మన నిజదైవ గుర్తింపును దానిపై ఆధారము చేసుకొనునట్లు అది మనకివ్వబడిన దైవ సమాచారము. దేవుడు "తన విశేషకనికరము చొప్పున జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు మనలను మరల జన్మింపజేసినప్పుడు" 1 పేతురు 1:3-4 మన కొరకది ప్రారంభమైనది. ఇది వాస్త వముగా శ్రేష్ఠమైన స్థితి అయితే అది మన విశ్వాసముపై ఆధారపడి కలిగిన స్థిరమనస్సు, "విశ్వాసము ద్వారా దేవుని శక్తిచేత కాపాడును" 1 పేతురు 1:5. క్రైస్తవులు "సజీవమైన రాళ్ళవలెనుండి ఆత్మ

సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు." మనము దేవుని ఇల్లు: "అయితే క్రీస్తు కుమారుడై యుండి, ఆయన ఇంటి మీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణవలని ఉత్సహమును తుదమట్టుకు స్థిరముగా చెపట్టిన యెడల మనమే ఆయన ఇల్లు" హెబ్రీ. 3:6. క్రైస్తవులు "దైవ స్వభావము"నందు అభివృద్ధిచెందుట యొక్క సాధ్యతను పేతురు దేవుని శక్తికి ఆపాదించియున్నాడు.

> *తన మహిమనుబట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయు చున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానము విస్తరించునుగాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్య మును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవ స్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.2 పేతురు 1:2-4*

దేవుని కృపవలన మన స్థితినందు మన గుర్తింపు సురక్షితమైనప్పటికి, సీనాయి పర్వతము మీద ఇశ్రాయేలీయులు ఎదుర్కొనిన దృశ్యమునకు విరుద్ధముగా దివ్యశక్తి గల మహిమయుక్తమైన దృశ్యములోనికి "మనము కట్టబడు" క్రమములో మనమింక ఉన్నట్లు హెబ్రీ గ్రంథకర్త తెలియజేసి యున్నాడు. దేనిలోనికి "మనము కట్టబడుచున్నామో" దాని అర్థమును పౌలు ఎఫెసీ. 2:19-22లో వివరముగా చెప్పియున్నాడు. దేవుని సంఘమును దేనిపై యేసు కట్టుచున్నాడో ఆ మూలరాయి ఆయనే అయినప్పటి కిని, ఆయన **"సజీవమైన రాయి,"** కూడ అయిఉన్నాడు. సాతాను రాజ్యములో నుండి "దేవుడు ఎన్నుకొను" తిరిగి జన్మించిన పాపులతో సంఘము ఇంకా కట్టబడుచున్నది (అపొ. కార్య. 26:18). సజీవమైన రాయిగా ఉన్న ప్రతి క్రైస్తవునితో పరిశుద్ధాత్ముడు చురుకుగా పనిజేస్తున్నాడు. దేవుని ఆత్మీయ గృహము లేక దేవుని సంఘములో తగినట్లుగా ఉండుట యొక్క ఫలితము "పరిశుద్ధ యాజకత్వములో ఉండుట." ఈ పరిశుద్ధ యాజకత్వము "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులర్పించుట" 1 పేతురు 2:5 ద్వారా పనిజేస్తుంది. క్రీస్తు మన ప్రధాన యాజకుడు అయినందున మనము క్రీస్తు శరీరమునందు పని జేస్తాము. ఈ లేఖనమునందు పేతురు చెప్పిన దానిలో అధికభాగమును పౌలు వివరముగా తెలియపరచియున్నాడు (రోమా 12:1-8 చూడండి).

క్రైస్తవుల గుర్తింపు కృప ద్వారా వచ్చినది, అయినప్పటికి, "మనమెవరము" అను ఈ గుర్తింపును తెలుపుటకు "మనమెవరమో" చూపించవలసిన అవసరం ఉన్నది. ఇతర సంఘసభ్యులతో కలసి పాటలు పాడటం దేవుని సంతోషపరచటం, అయితే, "ఆత్మసంబంధమైన బలులు" అనగా పేతురు ఉద్దేశము ఇదై ఉండకపోవచ్చును క్రైస్తవులు విశ్వాసము కలిగియున్న ఒక వేదాంతము మన గుర్తింపు. ఇది సాతాను చేత ప్రతి దినము సవాలు చేయబడుతుంది (1 పేతురు 1:6, 7; 5:8). మన విశ్వాసము యోగ్యమైనదని నిరూపింపబడినట్లయితే, "మనమెవరము" అను దాని గూర్చిన మన విశ్వాసము మనమెవరమో అది అవుతుంది. ఈ గుర్తింపు యొక్క క్రమము అబ్రాహాముని గూర్చి యాకోబు ద్వారా వివరించబడినది; "విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియలమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించు చున్నావు గదా? " యాకోబు 2:22. దైవ స్వభావమైన ప్రేమను గూర్చి యోహాను ఇదే విషయమును చెప్పియున్నాడు (1 యోహాను 4:12). మనము ప్రేమ అవుటకు ప్రేమను అభ్యసింపవలెను. 2 పేతురు 1:5-10లో విశ్వాసము ద్వారా కృపచేత మనము పొందిన గుర్తింపు అభివృద్ధి చెందుటను గూర్చి మనము ఎక్కువగా అర్థము చేసికొనుటకు పేతురు మనకు సహాయపడతాడు. "మనము ఆత్మసంబంధమైన కుటుంబంలోనికి కట్టబడుచుండగా" క్రైస్తవుల గుర్తింపు యొక్క క్రమము జరుగుతుంది. అతడు, ఆమె ఏమి విని అర్థం చేసికొనియున్నారో దానిని వారి విశ్వాసముతో కలిపిన విశ్వాసియైన క్రైస్తవుని యొక్క గుర్తింపును పేతురు సంక్షేపించియున్నాడు (హెబ్రీ 4:2). 1 పేతురు 2:9, 10లో పేతురు గుర్తించిన క్రైస్తవుల గుర్తింపునందు కలిగియున్న పాత్రలు క్రిందవ్వబడినవి.

1. "మీరు ఏర్పరచబడిన ప్రజలు," మనము దేవుని చేత ఏర్పరచబడినవారము. పౌలు,"మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా..... నడుచుకొనవలెనని...నేను మిమ్మును బతిమాలుకొను చున్నాను" ఎఫెసీ. 4:3; 2 పేతురు 1:10 అన్నాడు.
2. "రాజులైన యాజకసమూహము," యేసు రాజు మరియు ప్రధానయాజకుడు (హెబ్రీ. 1:8; 2:16-18). ఇది "రాజులైన" అనుమాటకు కారణమును సూచిస్తుంది. లేవీయ యాజకుడు ప్రజల కొరకు దేవునికి భౌతికసంబంధమైన బలులను అర్పించినాడు. క్రైస్తవులు మన రాజు యాజకత్వమునందు (అందులో ఆయన ప్రధానయాజకుడు) ఆత్మసంబంధమైన బలులను అర్పిస్తారు. పేతురు సూచన ఇదియైయుండవచ్చును, లేక రాజులైన యాజక సమూహముగా మనము లోకమునకు దేవుని వాక్య పరిచర్య చేస్తాము.
3. "పరిశుద్ధ జనము" దేవుని రాజ్య సందేశము యేసు మరియు అపొస్తలుల సందేశము. మనము సాతాను రాజ్యమునందుండగా రాజ్యపు పిలుపును అంగీకరించియున్నాము. "క్రీస్తునందు" దేవుని రాజ్యములోనికి మార్చబడుటకు మనము పిలుపును అంగీకరించియున్నాము. మనము దేవుని దేశపు పౌరులము అయితే, మనమింక దానిని మన స్వాస్థ్యముగా పొందలేదు (1 పేతురు 1:4; 2 పేతురు 1:10, 11). మన పౌరసత్వము మన క్రొత్తజన్మనందు చట్టబద్ధమవుతుంది (ఎఫెసీ. 1:13, 14). ఇప్పుడు మనము "బయటకు పిలువబడినవారము"గా తెలియబడినాము. ఈ మాటే సంఘము అను బైబిలు మాటకు అర్థము. ఈ సందర్భములో

ఈ మాటను మనము వాడవలసిన అవసరం ఉన్నది. మనము "మునుపు శరీర విషయములో అన్యజనులముగా" జీవించాము. మనము లోకములో జీవిస్తాము అయితే లోక రాజ్యమునందలి ప్రజలతో మనము ప్రాథమిక సంబంధాలు కొనసాగించకూడదు. వారితో ద్వితీయ స్థాయి సంబంధాలు అవసరం (1 కొరింథీ. 5:9, 10). మనము దేవునితో ప్రాథమిక సంబంధము కలిగియున్నాము. మనము ఆయనను విశ్వసిస్తాము. మన ప్రాముఖ్యమైన అంతర్గత ఆలోచనలు, కోరికలు ఆయన వశము చేస్తాము. మన "విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందుంచబడి యున్నవి," మరియు ఆయన పరిశుద్ధుడు గనుక మనము పరిశుద్ధులమైయుండవలెను (1 పేతురు 1:21, 16). ఈ విధముగా మనము కృపచేత జీవముతో కూడిన నిరీక్షణయందున్నాము.

4. "దేవుని సొత్తయిన ప్రజలు." ఆయన మనుష్యులను తన యొద్దనుండి వచ్చిన ఆత్మలతో సృష్టించినాడు మరియు ఆయనవలె పనిచేయునట్లు వారిని రూపొందించినాడు (హెబ్రీ 12:9; యాకోబు 3:9). ఆయన ఆదామును సృజించిన విధముగానే మనకు శరీరములను ఇచ్చి యున్నాడు. మన శరీరములను దుర్నీతి సాధనము లుగా మనము ఉపయోగించినాము అయితే బాప్తిస్మమునకు ముందు మారు మనస్సునందు మన మనస్సులను మార్చుకొనియున్నాము. మన శరీరములను నీతి సాధనములుగా ఉపయోగించుటకు మనము నిశ్చయించుకొని యున్నాము (రోమా 6:13). యేసు "మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను" 1 పేతురు 2:24. "ఒకప్పుడు ప్రజగా ఉండక ఇప్పుడు దేవుని ప్రజయై తిరి; ఒకప్పుడు కనికరింప బడక ఇప్పుడు కనికరింపబడినవారైతిరి" 1 పేతురు 2:10.

పైన చెప్పిన పద్ధతులలో దేవుడు మనలను ఎలా గుర్తించినాడో దానిలో మనము ఎదుగు చుండగా మనము, "చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేస్తాము" 1 పేతురు 2:9. "అన్యజనులు మిమ్మును ఏ విషయ ములో దుర్మార్గులని దూషింతురో, ఆ విషయములో వారు మీ సత్క్రియలను చూచి, వాటినిబట్టి దర్శనదినమున దేవుని మహిమ పరచునట్లు, వారి మధ్య మంచి ప్రవర్తన గలవారైయుండటకు" 1 పేతురు 2:12 మనము పిలువబడితిమి.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. దేవుని ఏర్పరచబడిన వారిగా క్రైస్తవులు ఎలా అనుభూతి చెందుతారు? లేఖనములలో ఏర్పరచ బడిన అని వాడిన మాట యొక్క అర్థమేమిటి? అధిక వివరముల కొరకు మొదటి పాఠము చూడండి.

2. "శిష్యులు" అను మాట యొక్క అర్థమేమిటి? ఏ విషయములో క్రైస్తవుడు శిష్యుడుగా ఉండుటకు నిశ్చయించుకొంటాడు? శిష్యులుగా ఉండుటకు వారేమి చేయవలసియున్నది? శిష్యుడుగా ఉండుటకు అంగీకరింపని వారికి, ఉండి వెనుకతీసిన వారికి ఏమి జరుగుతుంది?

3. మన పరిశుద్ధపరచు కార్యక్రమములో పరిశుద్ధాత్ముడు పని చేస్తున్నాడు లేక పని చేయుటలేదు అని క్రైస్తవులు ఎలా తెలిసికొంటారు? మన పరిశుద్ధత గుర్తింపబడుట ఎంత ప్రధానమైనది?

4. అబ్రాహాము, దావీదులాంటి తన ప్రజలకు ఎన్నడూ చేయనిది దేవుడు క్రైస్తవులకు చేసిన దేమిటి? ఈ కదలిక దేవుని కుమారులుగా క్రైస్తవుల గుర్తింపునకు ఎలా సహకరిస్తుంది?

5. అపొస్తలుడైన పౌలు రోమాలో ఉన్న పరిశుద్ధులకు "దేవుని ఇశ్రాయేలు" అని గుర్తింపబడుటకు తన పత్రికనందు మూడు అధ్యాయములు వ్రాసియున్నాడు. యూదుల, అన్యుల నేపధ్యముతో మన గుర్తింపునకు సంబంధించి క్రైస్తవులకు ఇంత పెద్ద చర్చ ఎందుకు అవసరమైయున్నది? శేషము, అని పౌలు ఉపయో గించిన మాట ఏ విధముగా క్రైస్తవులకు బలము చేకూరుస్తుంది?

6. దేవునితో ప్రజల సంబంధములలో "ఎవరు," "ఎవరివారు" అనుటను గూర్చి అపొ. కార్య. 4:12లో పేతురు ప్రకటన ఎలా విభజన రేఖను గీచినది?

7. దేవుని ప్రజలను గుర్తించుట కొరకు "సీనాయి పర్వతము" అను పదము ఎలా అలంకారమైనది? ఈ సందర్భములో, హెబ్రీ 12:22-24లో ఏర్పాటు చేసిన నిర్మాణము కొరకు మూలరాయి ఎవరు? ఈ ఆత్మీయ చట్రములో క్రైస్తవులెలా సరిపోయి ఉన్నారు?

8. విశ్వాసము ద్వారా కృప చేత మనము పొందిన గుర్తింపు, ప్రస్తుతం మనము కలిగి ఉన్న గుర్తింపు కలిగించుటలో క్రైస్తవులతో పరిశుద్ధాత్ముడు ఎలా పనిజేస్తాడు? క్రైస్తవుల కొరకు "క్రీస్తునందు" దేవుని గుర్తింపు ప్రణాళికలో క్రైస్తవుల భాగమేమిటి? 1 పేతురు 2:9, 10 లో పేతురు ఉపయోగించిన ఈ పదములలో ప్రతీది, ఈ ప్రత్యేక పదముల యొక్క బాధ్యతను మనము అంగీకరించునట్లు ఎలా సూచిస్తుంది? ఈ గుర్తింపు ఎలా అంతర్గతము చేయ బడుతుంది?